ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 23 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 148 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 23 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 148 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

**బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన**

**ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం**



## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు
# చుక్కెదురు

**పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ**

**అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం**

**హైకోర్టుకు వివరించి ప్రభుత్వం**

**విచారణ నాలుగు వారాలకు వాయిదా**

**హైదరాబాద్,ఆగస్ట్22:**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది.



# ఢిల్లీలో అనూహ్య ఘటన



**సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి**

**సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు**

**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్20:**

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు– బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు– లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

**తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ**

**యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు**

**ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి**

హైదరాబాద్,: సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు– కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క.
ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేస్తున్నట్లు– చెప్పారు.



# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

పాట్నా,ఆగస్ట్22: అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని



# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

**కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్యూర్టీ లేదు**

**మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు**

హైదరాబాద్,ఆగస్ట్22: కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ– రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ–ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు.



## హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు

# చుక్కెదురు

మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరపు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

న్యూఢిల్లీ,ఆగస్ట్22: బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ పక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని

జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ–పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు..

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ–ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు–ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ–ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు–ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం

టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ–ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ–ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ–ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ–ఆర్ వైఖరులను టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# పేదలపక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యానాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యానాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ– సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988–90 మధ్య హైకోర్టులో ఆంధప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు– కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం

చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు– కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

### పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

### ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

### కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక



హైదరాబాద్,ఆగస్ట్22: పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# కేజ్రీవాల్ జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

### రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ?

### అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

### విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది

### కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా

తిరువనంతపురం,ఆగస్ట్22: తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు అవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్రం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు

పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు– నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ–పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.



# సీఎస్ఆర్ నిధులతో మండలానికోఅంబులెన్స్

దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల

కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు– ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు– చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా







**జ్యోతినగర్ ఎన్టిపిసి ఆగస్టు 22పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈరోజు జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గారు ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది

ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై లి"గ్యాంగ్ ఫైల్స్"లి ఓపెన్ చేయాలి అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లాంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.

ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి.

చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.


వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు.

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ గారు క్యాష్ రివార్డ్ అంద చేయడం జరిగింది.లి

పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ కు బెయిల్ మంజూరు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ కు హైకోర్టులో శుక్రవారంబెయిల్ మంజూరు అయ్యింది. ప్రేమ వివాహం విషయంలో నాగేపల్లికి చెందిన జంటను గతనెలపెద్దపల్లి తీసుకెళ్లడానికి పోలీసులు రాగా ఇప్పటికే రెండు సార్లు తీసుకెళ్లారు, పెళ్ళైన జంటను విడదీస్తే అమ్మాయి మూడోసారి వచ్చింది ఇంకెన్ని సార్లు తీసుకెళతారు అని గ్రామస్తులు పోలీసులను నిలదీశారు. దాంతో వారు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు తాజామాజీ సర్పంచ్ కొండవెన ఓదెలు, బీఆరేస్ గ్రామశాఖ అధ్యక్షుడు గద్దల శంకర్ లపై అక్రమంగా కేసు నమోదు చేశారు. కానీఒక్క పూదరి సత్యనారాయణ గౌడ్ ను మాత్రమే అదుపులోకి తీసుకుని హైడ్రామా సృష్టించగా గోదావరిఖని మెజిస్ట్రేట్ అదేరోజు బెయిల్ మంజూరు చేశారు. దాంతోజిల్లా కోర్టులో పోలీసులు బెయిల్ రద్దు కోసం పిటిషన్ వేయగా వారికి అనుకూలంగా తీర్పు రావడంతో సత్యనారాయణ గౌడ్ హైకోర్టుకు వెళ్ళగా హైకోర్టు ఈరోజు బెయిల్ మంజూరు చేసింది. రాజకీయ కారణాలతో పలు మలుపులు తిరిగిన కేసుకు చివరకు హైకోర్టు లో పరిష్కారం దొరికింది.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 22(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తోట లింగయ్య మరణించడంతో విషయం తెలుసుకొని మృతుని కుటుంబాన్ని కలిసి శుక్రవారం పరామర్శించిన బిజెపి మాజీ ఎమ్మెల్యే శ్రీ గుజ్జుల రామకృష్ణారెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రి సంజయ్ రెడ్డి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పుల్లూరి పృథ్వీరాజ్ ఎలిగేడు మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి బిక్షపతి మనోహర్ నారాయణస్వామి చౌదరి మహేందర్ అశోక్ రావు కొల్లూరు మాజీ సర్పంచ్ రాజులయ్య కొంగర అనిల్ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన గ్రామస్తులు, నాయకులు,



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు22:**

జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని కో మల్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ ను గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాఠశాలలో శుక్రవారంశాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి యాదగిరి గౌడ్, మాజీవార్డ్ మెంబర్ అన్నపురెడ్డి, నాయకులు వల్లాల ఉపేందర్, మంద రాములు, పొలాల శ్రీనివాస్, గాదె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగం దేవేందర్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 22/అక్షరం న్యూస్:**

బీసీ సంక్షేమ సంఘం కా మారెడ్డి జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా ఎ ల్లారెడ్డి పట్టణానికి చెందిన నాగం దేవేందర్ ఎన్నికయ్యారుతెలంగాణ బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలోని న్యూ అంబేద్కర్ భవ న్ లో జిల్లా బీసీ సంఘ సమావేశం ఏర్పా టు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర ముఖ్య సలహాదారు క్రిస్టోఫర్ గౌడ్ మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రశ్రీహరి గౌడ్ ఓబీసీ విద్యా ర్థి సంఘం జాతీయ అధ్యక్షుడు నరిగే ప్రవీ ణ్ కుమార్ పటేల్ పేదల రిజర్వేషన్ పోరా ట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిరగాని బిక్ష పతి గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరి డోంగ్లీ శ్రీనివాస్ రాష్ట్ర-జిల్లా బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లా డుతూ బీసీలకు విద్య ఉద్యోగాలలో స్థా నిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించి రాజ్యాం గంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డి మాండ్ చేశారుబీసీల అభ్యున్నతి కోసం ప్ర తి ఒక్కరూ పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారుఅనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కామా రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షు డిగా పెద్దపోతన్నగారి రాము జిల్లా ఉపా ధ్యక్షులుగా నాగం దేవేందర్ గంధపు రాజు ప్రధాన కార్యదర్శిగా పోగు పందు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుడాల శ్రీనివాస్ ఎన్నికయ్యా రు ప్రత్యేక ఆకర్షణగా జిల్లా ఉపాధ్యక్ష పద వికి ఎంపికైన ఎల్లారెడ్డి పట్టణ నాయకుడు నాగం దేవేందర్ కు నియామక పత్రాన్ని రా ష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తన చేతుల మీదుగా అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నాగం దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర అ ధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపి బీ సీల అభ్యున్నతి సమాజ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తాననే సంకల్పాన్ని వ్య క్తం చేశారు

# పనుల జాతర ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**12 మండలాల పరిధిలో 260 గ్రామాలలో ఒకేరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్, ఆగస్టు- 22:(అక్షరం న్యూస్)

పనుల జాతర 2025 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పనుల జాతర 2025 లో భాగంగా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను మన జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని 260 గ్రామాలలో నేడు "పనుల జాతర-2025" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా భూమి పూజలు చేస్తున్నామని అన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం, కోళ్ళ షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ఈ కార్యక్రమం కింద చేపడుతున్నామని తెలిపారు.

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల జాతర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఈ.ఈ పి.ఆర్. సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాలుశాంతియుతంగాజరుపుకోవాలి

## ఆర్ డి ఓ: పార్థసింహారెడ్డి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 22/అక్షరం న్యూస్:**

గణేష్ ఉత్సవాలు మీలాద్ ఉన్ నబి వేడుకలను పట్టణ ప్రజలు శాంతి యుత వాతావరణంలోసమన్వయంతో సో దర భావంతోజరుపుకోవాలని ఎల్లారెడ్డిఆర్ డి ఓ పార్థసింహారెడ్డి అన్నారు శుక్రవారం ఎ ల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోనిఆర్డీవో కార్యాల యంలో గణేష్ ఉత్సవాలు మిలాద్ ఉన్ న బీ వేడుకలపై పలు ప్రభుత్వ శాఖ అధికా రులు రాజకీయ పార్టీ నేతలు హిందూ ము స్లింల మత పెద్దల ప్రతినిధులతో పీస్ కమి టీ సమావేశాన్నినిర్వహించారు గణేష్ఉత్స వాలు మిలాద్ ఉన్ నబి వేడుకల నిర్వహ ణపై హిందూ ముస్లిం ప్రతినిధుల సూచన లు అభిప్రాయాలను స్వీకరించారు ఈ సం దర్భంగా ఆర్డిఓ పార్థసింహారెడ్డి మాట్లాడు తూ పండుగల నిర్వహణ ఉత్సవాలు సా మాజిక సమైక్యతకు ప్రతీకగానిలవాలని ప్ర తి ఒక్కరు స్నేహపూర్వకంగా ప్రజల ఆచార సంప్రదాయాలకు భంగంకలగకుండా ఉత్స వాలు జరుపుకోవాలని ఆయన సూచించా రు ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్ రావ్ సీఐ రాజరెడ్డి ఎస్ ఐ బొజ్జ మహేష్ తహసి ల్దార్ ప్రేమ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఫైర్అధికారివినోద్ కుమా ర్ తదితరులువివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు



# క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నాలి







## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్=22(అక్షరం న్యూస్)**

క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్తాబాద్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి 3 రోజుల పాటు ముస్తాబాద్ మండల క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, బాలురు, బాలికలకు, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాలీబాల్ ,కబడ్డీ, కోకో ఇటువంటి క్రీడలు సీనియర్, జూనియర్ లెవెల్ లో జరుగుతున్నాయని అన్నారు.

విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నాలని అన్నారు. క్రీడలు ఆడే విద్యార్థులు అందరికీ షూ అందించాలని కలెక్టర్ అన్నారు. క్రీడా పోటీలు ఎండ తీవ్రత లేని సమయంలో పెట్టాలని, స్కూల్ టైమింగ్ దృష్టిలో పెట్టుకుని సాయంత్రం నాలుగు తర్వాత పెడితే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని అవకాశం ఉంటుందని అన్నారు.

క్రీడలు ఆడటం వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల పెరుగుతుందని అన్నారు. ప్రతిరోజు కొంత సమయం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు చదువులు కూడా రాణిస్తారని అన్నారు. మండల స్థాయిలో క్రీడా పోటీలకు మంచి ఏర్పాట్లు చేసిన సిబ్బంది ను కలెక్టర్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,గుండెల్లి శ్రీనివాస్ స్థానిక నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితునికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయల జరిమానా




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్ట్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనలో గాంధీ నగర్‌కు చెందిన షైక్ సర్వేర్ (తండ్రి ఫకరోద్దీన్, వృత్తి: స్కూల్ స్వీపర్) 2019లో గాంధీ పార్క్ పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించి బెదిరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అప్పటి స్టేషన్ హౌస్ అధికారి పర్శ రమేష్ కేసు నమోదు చేసి, అసిస్టెంట్ కమిషనర్ ఉమెందర్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు.

తదుపరి పూర్తి సాక్ష్యాధారాలు సేకరించి కోర్టుకు చార్జీషీట్ సమర్పించడంతో పెద్దపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి కె. సునీత విచారణ జరిపి, నిందితుడు నేరం చేసినట్టు తేలడంతో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5 వేల రూపాయల జరిమానా విధించారు.

ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లో డిసిపి పి. కరుణాకర్, ఏసిపి ఎం. రమేష్ పర్యవేక్షణ వహించగా, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు కోర్టు పనిలో సహకరించారు.

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

# నేటి నుంచి ఎన్టీపీసీ రామగుండంలో 8వ ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 22 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండంలో 8వ ఆల్ ఇండియా ఐఎన్‌టీయూసీ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ సమావేశం జరగనున్నట్లు ఎన్టీపీసీ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రధాన అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే సెంట్రల్ ఎన్బీసీ సభ్యుడు బాబర్ సలీం పాషా, అదనపు ఎన్బీసీ సభ్యుడు చంద్ర వంశీ గౌరవ అతిథులుగా పాల్గొంటారని వివరించారు.

సమావేశం ఈ నెల 23, 24 ఆగస్టు తేదీలలో జ్యోతికా ఫంక్షన్ హాల్, పీటీఎస్, ఎన్టీపీసీ ప్రాంగణంలో జరుగనుందని వారు వెల్లడించారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో ఎన్ టి పి సి దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ పవర్ ప్లాంట్ల నుంచి ఐఎన్టియుసి గుర్తింపు యూనియన్ నేతలు ఫెడరేషన్ కమిటీ మెంబర్లు హాజరవుతున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి ఉద్యోగుల సమస్యలు పెండింగ్ డిమాండ్లు వేతన సవరణ అతనితో అంశాలపై చర్చిస్తారు.

# విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి

**పాఠ్యాంశాలు నిత్యం చదివించాలి**
**ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**ముస్తాబాద్ లోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**
**ఇంటర్నెట్ రాకపోవడం పై ఆగ్రహం**





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/, ఆగస్టు - 22(అక్షరం న్యూస్)**

విద్యాలయాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కిచెన్, స్టోర్ రూమ్ ఇతర గదులు అన్నిటిని తిరిగి వంటకాలను, పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న అన్ అకాడమీ ఆన్లైన్ కోచింగ్ తరగతులను పరిశీలించారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సమస్య ఏర్పడినదని ప్రిన్సిపాల్ తెలుపగా పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకురాలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

8,9,10 విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ పాఠాలను బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# ఘనంగా వాసవి మాతా లక్ష్మీదేవి లక్షగాజుల మరియు కుంకుమపూజా కార్యక్రమం..!





**పూజా కార్యక్రమం లో పాల్గొన్న బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రావణ మాసపు చివరి శుక్రవారం సందర్భంగా గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆర్యవైశ్య మహిళలు ఘనంగా వాసవి మాతా లక్ష్మీదేవి లక్షగాజుల కార్యక్రమం, కుంకుమ పూజా కార్యక్రమాలని ఘనంగా నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో మహిళలు పెద్ద సంఖ్యలో ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్యారాణి గారిని ఆహ్వానించగా, వారు ప్రత్యేకంగా హాజరై మహిళలతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.... సాంప్రదాయాల పరిరక్షణతో పాటు మహిళల ఐక్యత, అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్యవైశ్య మహిళలకి వారు అభినందనలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో దుగ్గిశెట్టి హారిక, యాద మమత, బూర్ల అమూల్య, వెనిశెట్టి రేఖ,శరణ్య,స్వరూప,కల్యాణి,నటరాజ శేఖర్, కుక్కాడపు మురళీ,దుగ్గిసెట్టి శ్రీనివాస్,చొక్కారపు వెంకటేశ్వర్,శ్రీరామ్,చిద్రాల రవీందర్,యాద రాము ,జక్కన బాలు,శిలారపు కళ్యాణ్,బూడిద హర్ష తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్లారెడ్డికి మందకృష్ణ మాదిగ రాక

### ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: కంతి పద్మారావు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 22/అక్షరం న్యూస్**

:కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎ న్నికల సమయంలో పెన్షన్ దారులకు ఇ చ్చిన హామీలను తక్షణమే అమలు చేయా లని డిమాండ్ చేస్తూ నేడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహించే సభలో పాల్గొనేందు కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మా రావు శుక్ర వారం ఒక ప్రకటనలోతెలిపారు. ఈ మేరకు సమావేశం నిర్వహించనున్న ప ట్టణంలోని బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ ను ఆయన సందర్శించిన అనంతరం మాట్లా డుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో పెన్షన్ దారులకు ఇ చ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచి అంద జేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో వచ్చే నెల 9వ తేదీన రాష్ట్ర రాజధానిలో పెన్షన్ దారులందరితో కలిసి భారీ బహిరం గ సభనిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా మన్నారు కాగా నేడు బాల గౌడ్ ఫంక్షన్ హా ల్ లో నిర్వహించబోయే పెన్షన్ దారుల స భకు అధిక సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని ఆయన కోరారు

## క్రికెట్ బ్యాట్ కోసం బాలిక హత్య

### కూకట్ పల్లి లో షాకింగ్ ఘటన

**కూకట్ పల్లి ఆగస్టు 22 (అక్షరం న్యూస్)**

కూకట్‌పల్లి ప్రాంతంలో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన స్థానికులను కుదిపేసింది. కేవలం క్రికెట్ బ్యాట్ కోసం ఓ బాలికను హత్య చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే, ఓ బాలుడు ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడించారు. బాలిక తమ్ముడి వద్ద ఉన్న ఖరీదైన ఏం.ఆర్.ఎఫ్ క్రికెట్ బ్యాట్ తనకు ఇవ్వలేదని కక్ష పెంచుకున్న నిందితుడు, స్కూల్ టైమ్‌లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనానికి యత్నించాడు.

బ్యాట్ దొంగిలించే ప్రణాళికలో, ఎదురు వస్తే ఎవరినైనా హతమార్చాలన్న ఉన్మాద ఆలోచనతో ఇంట్లోకి ప్రవేశించాడు. ఈ క్రమంలో బాలిక అడ్డువచ్చినప్పుడు ఆమెపై దాడి చేసి చంపేశాడు.ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, చిన్న వయసులోనే ఇలాంటి క్రూర హత్యకు పాల్పడటం పట్ల షాక్ వ్యక్తం చేస్తున్నారు.

## రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -22(అక్షరం న్యూస్ )**

రాజాబహదూర్ వెంకట రామిరెడ్డి (ఆర్‌బీవీఆర్ఆర్) 156 వ జయంతి ముస్తాబాద్ మండల కేంద్రం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల రెడ్డి సంఘము అధ్యక్షులు కుంబాల మల్ల రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..పేద విద్యార్థుల కోసం హాస్టల్ నెలకొల్పి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని ప్రశంసించారు. మహిళా సాధికారత, అభ్యున్నతికి బీజం వేసాడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి కోశాధికారి ఆగం రెడ్డి కొండం రాజిరెడ్డి, కరెడ్ల మల్లారెడ్డి తిరుమల రెడ్డి ఎద్దండి నరసింహారెడ్డి కనిమేని శ్రీనివాస్ రెడ్డి బద్దిపడిగే ప్రతాపరెడ్డి కస్తూరి శ్రీనివాస్ రెడ్డి నిమ్మ రాజి రెడ్డి మోసర్ల రాజి రెడ్డి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేపి.హెచ్.బి లో వృద్ధురాలిపై దాడి

**కూకట్ పల్లి ఆగస్టు 22 (అక్షరం న్యూస్)**

కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామనరేష్‌నగర్‌లో దొంగతనం యత్నం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మనమ్మ (84) అనే వృద్ధురాలు రామలయం సమీపంలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం సుమారు ఉదయం 7 గంటల సమయంలో ఆమె పనులు చేసుకుంటుండగా, 25 ఏళ్ల ఓ యువకుడు ఇంట్లోకి చొరబడి, బెడ్‌రూమ్ తలుపు వెనుక నక్కి దొంగతనానికి సరైన అవకాశాన్ని ఎదురు చూస్తుండగా, వృద్ధురాలు అతడిని గుర్తించి అరిచింది. దీంతో ఆ దొంగ ఆమెను తోసి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో అతని వద్ద ఒక చిన్న కూరగాయల కత్తి, తలకు, చేతులకు కప్పుకునే ప్లాస్టిక్ కవర్ ఉన్నట్లు స్థానికులు గమనించారు. శబ్దం విని పొరుగు వారు అక్కడికి చేరుకుని అడ్డుకునే ప్రయత్నం చేసినా, అతడు తప్పించుకొని పారిపోయాడు. ఆ యువకుడు పార్క్ చేసిన బైక్ ను పోలీసులకు అప్పగించారుఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మున్సిపల్ సిబ్బంది శ్రమదానంతో మేడిపల్లి సెంటర్ బస్ స్టాప్ పరిశుభ్రం







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించి ఇళ్ళల్లో , ఇంటి పరిసరాలల్లో దీర్ఘ కాలంగా నిలువ ఉన్న నీటిని తొలగించారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి తో పాటు మున్సిపల్ సిబ్బంది శ్రమ దానం చేసి మేడిపల్లి సెంటర్ బస్ స్టాప్ శుభ్రం చేశారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న మరుగు దొడ్డి ఆవరణ శుభ్రం చేశారు. రమేష్ నగర్ లో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే కళా జాతాల ప్రదర్శన ఏర్పాటు చేసి దోమల నియంత్రణ , తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ వార్డు అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులకు భయపడేది లేదు జీరో వ్యాపారంపై నిరసనలు

### తెలంగాణ ఉద్యమకారులు బొంకూరు సురేందర్ సన్నీ




**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 22 అక్షరం న్యూస్**

అరెస్టులకు భయపడేది లేదని, జీరో వ్యాపారం నిర్వహిస్తున్న గుజరాతి, రాజస్తాన్ మార్వాడీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు బొంకురి సురేందర్ సన్నీ అన్నారు. శుక్రవారం రోజున ఓయూ జెఏసి ఇచ్చిన బంధు పిలుపుమేరకు పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా వ్యాపారాలు బంద్ నిర్వహించారు. అనంతరం జండా చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వచ్చి తెలంగాణ దళిత సోదరులపైన దాడులు చేస్తూ, తెలంగాణలోని వ్యాపారాలను దెబ్బతీస్తూన్నారని, వారి వల్ల ఇక్కడి వ్యాపారస్తులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్లైవుడ్ షాప్స్, ఎలక్ట్రికల్ షాప్స్, సెల్ ఫోన్ షాప్, మార్బుల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. జీరో వ్యాపారం చేస్తూ ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలను మోసం చేస్తున్న గుజరాత్, రాజస్థాన్ వ్యాపారులను తరిమివేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అరెస్టులకు భయపడేది లేదని, తెలంగాణ ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకునేంతవరకు మార్వాడి గో బ్యాక్ ఉద్యమం ఆగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు వ్యాపారస్తులు, మార్బుల్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు

## బజరంగ్ ప్రసాద్ గౌయల్ పార్థివదేహానికి నివాళులర్పించిన వేం నరేందర్ రెడ్డి





**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్**

–కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన బజరంగ్ ప్రసాద్ గౌయల్ అనారోగ్యంతో మృతిచెందగా నేడు హైదరాబాద్ అత్తాపూర్ లోని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులు పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి.వారితోపాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి ఉన్నారు.

## చిన్నారి రీతూ జన్మదిన వేడుకలకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :**

–రాయపర్తి మండలం మోరిపిరాల గ్రామానికి చెందిన అఖిల్– రమ్య దంపతుల కుమార్తె రీతూ జన్మదిన వేడుకలు శుక్రవారం వి ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి రీతూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి చిన్నారిని ఆశీర్వదించారు కాంగ్రెస్ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో చిలువేరు కన్నకంటి కృష్ణారెడ్డి,నాగపూరి అశోక్ గౌడ్, ఎనుగ కుమార్, రాజయ్య,సామల నర్సయ్య,చెగూరి మల్లేష్, బిటకూరి మల్లేష్, అనిరెడ్డి యాకన్న,సోమ్లా నాయక్, జగన్, జంపన్న చిలువేరు సాయి గౌడ్,రవి తదితరులు రీతూ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## జెడ్పి స్కూల్లో జోనల్ స్థాయి ఎంపిక పోటీలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి స జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం వెస్ట్ జోన్ బాల బాలికల ఎంపిక క్రీడా పోటీలు జరిగాయి. రామగుండం పశ్చిమ మండల స్థాయిలో బాలికల ఎంపిక పోటీలలో అండర్ 14 అండర్ 17 లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి 10 జట్లు పాల్గొన్నాయి . వీరి నుండి జోనల్ స్థాయికి. ఎంపిక చేశారు. ఈ కార్యక్ర మంలో జడ్పిహెచ్ఎస్ ఎన్టిపిసిజ్యోతి నగర్ ప్రధాన ఉపాధ్యాయులు జి జయరాజు ప్రారంభించారు వ్యాయామ ఉపాధ్యాయులు విజయకుమార్ జావిద్ భాస్కర్ రాము ప్రేమ్ కుమార్ రాజేశ్వరి సరస్వతి పాల్గొన్నారు



## ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్రంలో రైతులను రాజులను చేసిన సీఎం రేవంత్ రెడ్డి.
### అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.
### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు.



**పెద్దపల్లి రూరల్ ఆగష్టు 22 అక్షరం న్యూస్**

ప్రజా సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రూ 55 లక్షలు, రాగినేడులో రూ.70 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సగర్వంగా చాటి చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ 21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తామని పేర్కొన్నారు. యాసంగిలో 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించి రికార్డు సృష్టించామని తెలిపారు. రైతులను రాజులను చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి రుణాలు ఇవ్వడంతో పాటు, ఉచిత భీమా సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లాలో 9 సంఘ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 90 లక్షలు భీమా సొమ్ము చెల్లించాలని, మరో 50 మందికిపైగా మహిళలకు రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ చేశామన్నారు. బ్రాహ్మణపల్లిలో మహిళా సంఘం భవన నిర్మాణం, స్మశాన వాటిక, నల్లపోశమ్మ దేవాలయం వరకు సీసీ రోడ్డు, బ్రాహ్మణపల్లి నుండి అందుగులపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన అందరికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా గజ మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు ఝాన్సీ, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 22:**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వివిధ మతాల పెద్దలతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసే వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోని తప్పనిసరిగా అనుమతి పొందాలని, వినాయక చవితి పం డుగ నుండి ప్రతీ రోజు అన్నీ గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వినాయక నవరా త్రులు ముగిశాక నిమజ్జనాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేయడానికి అనుమతులు లేవని, నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఎండి.బాషుమియా, రఫిక్, యాకుబ్ , నర్సిరెడ్డి, సత్తయ్య, రవిందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## 2032 నాటికి ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం టార్గెట్ 149 వేల మెగావాట్ల ..

### ప్రస్తుతం 83 వేల242 మెగావాట్లు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగష్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతదేశ విద్యుత్ రంగ రారాజు ఎన్టిపిసి లిమిటెడ్ తన స్థాపిత సామర్థ్యం జోడించే లక్ష్యాన్ని పెంచుకున్నది. 2032 నాటికి 149 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. గతంలో ఈ లక్ష్యం 132000 మెగావాట్లు మాత్రమే ఉండేది. ప్రస్తుతం 2030 నాటికే 1, 32, 000 మెగావాట్లు చేరుకోవాలని నిర్ణయించింది. పంపుడు స్టోరేజ్ నుంచి గ్రీన్ హైడ్రోజన్ దాకా వివిధ రూపాల్లో వివిధ ఉత్పత్తి చేసి ఈ సామర్థ్యాన్ని చేరుకోవడానికి ఎన్టిపిసికి కొత్తగా ఏడు లక్షల కోట్ల రూపాయల వ్యయం అవుతుంది. ప్రస్తుతం ఎన్టీపీసీ గ్రూప్ 83 వేల 242 మెగావాట్ల విద్యుత్ పత్తి సామర్థ్యానికి చేరుకున్నది. థర్మల్ విద్యుత్తు కొత్తగా ఎనిమిది వేల మెగావాట్ల సామర్థ్యాన్ని జోడించడానికి నిర్ణయం తీసుకున్న ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ పై దృష్టి సారించింది. ప్రత్యేకంగా ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించింది. రెన్యువబుల్ ఎనర్జీ ద్వారా 60 వేల మెగావాట్ల విద్యుత్పత్తి చేయడానికి లక్ష్యం నిర్ణయించింది. జల విద్యుత్ సోలార్ విద్యుత్ పవన విద్యుత్ కాకుండా హైడ్రోజన్ విద్యుత్ ద్వారా కూడా ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా అడుగులు వేస్తోంది.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి( పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 169 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 65 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 20 మంది ఉద్యోగులు హాజరై, 15 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్టోటుజియం యం.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావం చూపుతాయి

- చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ సతీష్

-మాదక ద్రవ్య నిర్మూలన బాలల చట్టాల పై అవగాహనా కార్యక్రమం




రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:
మాదక ద్రవ్యాల వినియోగం సామాజిక, మానసిక, శారీరక సమస్యలకు దారితీస్తుందని మత్తుపదార్థాలు సమాజంలో వినాశకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కౌన్సిలర్ సతీష్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం లో గల ప్రగతి హై స్కూల్ లో మాదకద్రవ్య రహిత సమాజం కోసం నశాముక్త్ భారత్ చేపడుతున్న కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత జీవితాన్ని నాశనం చేస్తాయని మత్తుకు బానిసలైతే నేరాలు, అకృత్యాలకు దారి తీస్తాయని అన్నారు. బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి కాల్ చేయాలనీ చెప్పడం జరిగింది అలాగే పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్తురహిత సమాజం కోసం పాటుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబు కేశవరెడ్డి, టీచర్స్ దుమ్మటి రవీందర్, ఐసీపీస్ ఔట్ రీచ్ వర్కర్ శ్రవణ్,చైల్డ్ లైన్ సూపర్ వైజర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ప్రజా ప్రతినిధులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**
సెంటినరీ కాలనీ సీ-2కు చెందిన సింగరేణి వీటీసీ ఇన్స్ట్రక్టర్ మార్తా లక్ష్మీ- వీరన్న కుమారుడు క్రాంతి కుమార్-సుమ వివాహ రిసెప్షన్ వేడుకలు సింగరేణి కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ-పీవీరావు, తాజా మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి-జ్యోతిరెడ్డి,కొప్పుల రవిందర్ రావు-అనిత, టీబీజీకేఎస్ యూనియన్ ఆర్.జీ-3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య,రామగిరి మండల ఆర్ఎంపి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ సుంకే.ప్రవీణ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం కిరణ్, స్థానిక నాయకులు ఎండీ అధామ్,ఓడ్నాల రాధాకృష్ణ,ఓడ్నాల.రఘుపతి, ఇజ్జగిరి సంపత్, వాచ్ రిపేర్ రఘు, రిటైర్డ్ గెస్ట్ హౌజ్ ఇన్చార్జి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం లో అంగన్వాడీ కేంద్రం ప్రజలకు అంకితం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా, అంతర్గం మండలం లో నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్నిరామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, తెలంగాణ గడ్డి పాల అభివృద్ధి సహకార సమాఖ్య అధ్యక్షుడు గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి ప్రజలకు అంకితం చేశారు.ఈ అంగన్వాడీ కేంద్రం ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడింది. చిన్నారుల పోషకాహార అవసరాలు తీర్చడంలో, స్త్రీలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో అంగన్వాడీలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రారంభోత్సవ వేడుకలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %%"ప్రతి గ్రామంలో స్త్రీలు, చిన్నారులు సౌకర్యవంతమైన వాతావరణంలో సేవలు పొందేలా కృషి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హమైన గ్రామానికి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక వసతులు, విద్యా అవకాశాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నాము" అని తెలిపారు.అధ్యక్షుడు గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ "అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ అభివృద్ధిలో ముఖ్యమైన భాగం. చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషకాహారం వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టి, ప్రభుత్వం ద్వారా సమగ్ర సహకారం అందించేందుకు కృషి చేస్తాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు.



## జాతీయ విద్యార్థుల పర్యావరణ పోటీ-2025

రిజిస్ట్రేషన్ గడువు ఆగస్టు 27 వరకు పొడిగింపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: జాతీయ విద్యార్థుల పర్యావరణ పోటీ (. ఎన్ ఎస్ పి సి)-2025 కు రిజిస్ట్రేషన్ గడువు ఆగస్టు 27వ వరకు పొడిగించారని జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ అంజన్ కుమార్ తెలిపారు.ఈ పోటీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల నుండి విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు వరకు పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు మొక్కలు నాటడం, చెత్తను మళ్లీ ఉపయోగించడం లేదా నీటి సంరక్షణ పద్ధతులను పాటించడం వంటి అంశాలను ప్రతిబింబించే ఫోటోను జతచేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.పోటీ కాలపట్టిక:రిజిస్ట్రేషన్: జూలై 1 నుండి ఆగస్టు 27 వరకుఆన్లైన్ క్విజ్ పోటీ: ఇదే కాలంలోవిజేతల ఫలితాలు: ఆగస్టు 30, 2025పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు.వివరాలకు మొబైల్ నంబర్ 9908974000లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో నివాసం ఉండే వృద్ధురాలికి శుక్రవారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి బొడ్డు వినయ్ ఆధ్వర్యంలో తిరుపతి లో ఉండే మిత్రుడి వల్ల నాన్న బాకంపేట సుబ్రమణ్యం రెడ్డి ఇటీవల శివైక్యం చెందగా వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు తేజరాం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బొడ్డు వినయ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కార్యక్రమాలు చూసి వాటిలో మేము కూడా భాగస్వామ్యం అవడం జరిగింది.సామాజిక మాధ్యమాల్లో మేము చేసే కార్యక్రమాలు చూసి ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లో ఉండే మా మిత్రుడు స్పందించడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఇట్టి విషయాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ దృష్టికి తీసుకురాగానే వీరి కుటుంబ పరిస్థితిని వివరించి సహాయం చేయవలసిందిగా కోరారు వెంటనే మేము ఒప్పుకోనీ ఈ కార్యక్రమం చేయడం జరిగింది. సమాజంలో మనం చేయగలిగిన సహాయం చేయాలని అలాంటప్పుడే మన జన్మకి అర్థం ఉంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, గండి శ్రీనివాస్, దుద్దేడ చంద్రశేఖర్, కంది మహేష్,గొల్లపల్లి అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల విద్యుత్ సమస్యలు తీర్చడానికే పొలంబాట

-ఎస్ పి డి సి ఎల్ ఎస్ ఇ గంగాధర్




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్**
రైతుల విద్యుత్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని పెద్దపల్లి జిల్లా ఎంపీడీసీఎల్ ఎస్ ఇ వడ్లకొండ గంగాధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ గంగాధర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఉన్నచో విద్యుత్ అధికారులకు తెలియజేయాలని అలాగే ప్రతి ఒక్క రైతు తమ పంట పొలాల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని అన్నారు. అలాగే స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలను బిగించుకోవాలని ఇనుప డబ్బాలు ఉన్నాచో విద్యుత్ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏదన్నా సమస్య ఉన్నచో నేరుగా విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలని తనకు తానుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ముట్టి ఏదైనా ప్రమాదాలకు గురికా కాకూడదని అన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం అని అందుకుగాను ప్రతి రైతు తమకు సహకరించాలని అన్నారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా అధికారి వడ్లకొండా గంగాధర్ మరియు డి ఈ టెక్నికల్ బాలయ్య మంథని డి ఈ వెంగళం ప్రభాకర్ మరియు కమన్ పూర్ సెక్షన్ ఏ ఈ ఎన్ అశోక్ మరియు వారి సిబ్బంది అలాగే రైతులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు

జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

100 పడకల ఆసుపత్రి నిర్మాణం కారణంగా

ఎం.సి.హెచ్ లో అన్ని సేవలు

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 22 అక్షరం న్యూస్**



జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని బెడ్ లేకపోయినా ఏ రోగిని వెనక్కి పంపడం లేదని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు పెద్దపెల్లి జిల్లాలో వైద్యశాఖ అస్తవ్యస్తంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్స్ లేక నవారు మంచాలపై వైద్యం అందిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వార్తా పత్రికలలో వ్యతిరేక వార్తలు ప్రచారం అవుతున్నాయని అన్నారు పెద్దపెల్లి జిల్లాలో ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్న కారణంగా మాతా శిశు కేంద్రంలోని అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని స్థల సమస్యల ఉన్న ఆసుపత్రికి వచ్చే రోగులను వెనక్కి పంపకుండా వైద్యం అందిస్తున్నామని అన్నారు ఆసుపత్రిలో బెడ్స్ నిండినా కూడా తర్వాత వచ్చే పేషెంట్లను వెనక్కి పంపకుండా నవారు ఫోల్డింగ్ కాట్లు మంచాల పై వైద్య సేవలు అందిస్తున్నామని అవసరం ఉన్న మందులు అన్ని సమకూర్చుకున్నామని అన్ని రక్త పరీక్షలు హాస్పిటల్ లోనే అవుతాయని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకున్న తర్వాత స్థల సమస్య తగ్గుతుందని మా సామర్థ్యానికి మించి పని చేస్తున్న సిబ్బందిని ప్రజలు అర్థం చేసుకోవాలని వారి వంతు సహకారం అందించాలి అని ఆసుపత్రీ సూపరింటెండెంట్ ప్రకటనలో పేర్కొన్నారు

## కల్వలలో పనుల జాతర -2025లో భాగంగా కార్యక్రమం నిర్వహణ




**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర -2025 కార్యక్రమంలో భాగంగా తేదీ శుక్రవారం కల్వల గ్రామములో స్పెషల్ ఆఫీసర్ నరేందర్ ఆధ్వర్యం లో జల్లే యాదగిరి ఇంటి వద్ద ఇంకుడు గుంత కు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ మాడల ఉమ,గ్రామ పంచాయతీ సిబ్బంది కందిపాటి నాగరాజు మరియు కందిపాటి శ్యామ్ కుమార్, దాసరి వీరస్వామి,ఆరేపు అనూఫ్,జల్లే హరీష్,లేదల్ల సారయ్య, కందిపాటి వీరయ్య, సురుగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెల్లారితే మొదలు.. రైతులు యూరియా కోసం తిప్పలు.





**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :-**
తెల్లారితే మొదలు యూరియా కోసం రైతులు షాపుల ముందు పడిగాడుపులు కాస్తున్నారు. అటు వర్షాలు ఆశించడమేరకు కురవడంతో వరి సాగు, మొక్కజొన్న పంటకు యూరియా అవసరం పెరగడంతో రైతులు యూరియా కోసం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. శుక్రవారం ఉదయం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలో గ్రామపంచాయతీ ముందు రైతులు బారులు తీరారు. రైతులు పెద్ద సంఖ్యలో చేరి ఎక్కువసేపు నిలబడలేక పోతున్నారు. షాపులో ముందు లైన్లో చెప్పులు పెట్టే పరిస్థితి వచ్చింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా కోసం ఇంకెన్నాళ్లు గోసపడాలి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైనంత యూరియాను ఇప్పిచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## చిన్నారి రీతూ జన్మదిన వేడుకలకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :-**
రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన అఖిల్- రమ్య దంపతుల కుమార్తె రీతూ జన్మదిన వేడుకలు శుక్రవారం వి ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి రీతూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు కన్నకంటి కృష్ణారెడ్డి,నాగపూరి అశోక్ గౌడ్, ఎనుగ కుమార్,రాజయ్య,సామల నర్సయ్య,చెగూరి మల్లేష్, బిటకూరి మల్లేష్,అనిరెడ్డి యాకన్న,సోమ్లా నాయక్, జగన్, జంపన్న చిలువేరు సాయి గౌడ్,రవి తదితరులు రీతూ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.



## మైసమ్మ దేవాలయానికి మాజీ సర్పంచ్ రూ. 5116 ల విరాళం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**
సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5116 లు విరాళం అందించారు. దేవాలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. పూజారి సముద్రాల శ్రీనివాస చార్యులు,సముద్రాల ఆదిత్య శ్రీరామ చార్యులు, పిట్టల శ్రీధరా చార్యులు హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సంఘం నాయకులు అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, అల్వాల వెంకన్న, ఎండీ. గఫూర్, బత్తిని హరీష్, అలువాలా సందీప్, బనుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి
### రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-22 అక్షరం న్యూస్బీ
భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు.

మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యా బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి
### విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-22 అక్షరం న్యూస్**
హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్ధం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహగర్జన మహాసభను విజయవంతం చేయండి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :-**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షులు గోనె వెంకట్ రెడ్డి అధ్యక్షతన వికలాంగులు వృద్ధులు వితంతువుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పార్టీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ వచ్చేనెల సెప్టెంబర్ తొమ్మిదవ తారీకు రోజున హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్నటువంటి వికలాంగుల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఈ నెల 29న నెక్కొండలో జరిగే సన్నాహక సదస్సుకు ఉప్పరపల్లి గ్రామం నుంచి అధిక సంఖ్యలో వృద్ధులు వికలాంగులు వితంతువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులు వితంతువులు వికలాంగులకు పింఛన్ పెంచుతానని హామీ ఇచ్చి గద్దె ఎక్కిన తర్వాత ఆ హామీని మరిచారని వెంటనే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు వెంటనే పెన్షన్ పెంచాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని కచ్చితంగా పెన్షన్లు పెంచే విధంగా పోరాటం చేస్తామని తెలుపటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి విహెచ్పిఎస్ గ్రామ కార్యదర్శి బోనగిరి యాకస్వామి, కేసముద్రం టౌన్ ఎమ్మార్పీఎస్ నాయకులు జల్లంపల్లి శ్రీకాంత్, ఎటు రోజు సత్యనారాయణ, చారి,సాయిలు,కత్తుల ఎల్లయ్య,అల్లి బీరయ్య,కత్తుల ఈరమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది.

## అడిగితే లేదనుకుంటా సహాయం చేసే సహృదయుడు చిలువేరు సమ్మి గౌడ్

### ఆలయం కమిటీ అధ్యక్షులు ధరావత్ సోమని
### ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం - సమ్మిగౌడ్ చిలువేరు
### ఆంజనేయు స్వామి ఆలయ స్లాబ్ నిర్మాణానికి విరాళంగా రూ. 20,000 విలువగల సామాగ్రి అందజేత

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 22/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం బిచ్చా నాయక్ తండా లో 2 ఫిబ్రవరి 2025 న శంకుస్థాపన చేసి నిర్మిస్తున్నటువంటి ఆంజనేయ స్వామి గుడికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ విరాళంగా రూ.20,000/- విలువగల ఆలయ స్లాబ్ సామాగ్రి ని ఆలయ కమిటీ కి అందజేశారు. ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుతూ మండలంలోని ఎన్నో గ్రామాలకు అడిగితే లేదనకుండా సహృదయంతో ఎన్నో రకాలుగా విరాళాలు అందించి ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా ధరావత్ సోమని మాట్లాడుతూ ఏమీ ఆశించకుండా నిస్వార్థమైన ప్రేమతో నిరుపేదలకు సహాయాన్ని అందించడమే కాకుండా ఎవరు అడిగినా సరే వెంటనే స్పందించి అడిగిన ప్రతివారికి ఆలయాల నిర్మాణాలకు తన వంతు సహాయంగా విరాళాలు అందజేయడంలో ముందుండే వ్యక్తి సమ్మి గౌడ్ అని ఇలాంటి వ్యక్తికి ప్రజలు ప్రజాక్షేత్ర పాలనలో అవకాశం కల్పిస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశలో ఉంటుందని,వారికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ మోహన్,గుగులోత్ నరేష్,వాంకుడోత్ రవి నాయక్ బాధావత్ సంజయ్,ధరావత్ శ్రీనివాస్,ధరావత్ భాష,,ధరావత్ బాలు, ఇస్లావత్ వీరన్న,బానోత్ వీరన్న, ఇస్లావత్ వెంకన్న, ధరావత్ రాజేష్,తేజా బాలు,నాగార్జున,తేజావత్ అరవింద్, లకావత్ సోమ్లా,నాన బాలు రమేష్, వాగుడుత్ రాజా తదితరులు పాల్గొన్నారు.







## బిజెపి నాయకుల ముందస్తు అక్రమ అరెస్టు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 22 అక్షరం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ పరిధిలోనీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ, మురుకు నీటి సమస్య, చెత్త చెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు తెలంగాణ సెక్రటరేట్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా రామగిరి మండలంలోని బిజెపి నాయకులను రామగిరి పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేందని ఆయన ప్రశ్నించారు. ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరియు మంత్రులు ఏ ఊరికి వెళ్ళినా జనం తిరగబడుతున్నారని 6 గ్యారంటీలు ఏమయ్యాయి అని నిడదీస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించలేదంటే ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పుకొచ్చారు. అరెస్టు చేయబడిన వారిలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, మండల ఉపాధ్యక్షులు నాంసాని మహేష్, ఇరుగురాల సంపత్, కార్యదర్శి కొత్త కమలాకర్ పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ ప్రసాద్ ఉన్నారు.

# జీడికే లెవెన్ గని సందర్శించిన సింగరేణి డైరెక్టర్ దంపతులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఈనెల పదవి విరమణ పొందుతున్న సింగరేణి సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు వారి సతీమణి శ్రీమతి హరిణి సత్యానారాయణ రావు తో కలిసి జీడికే 11 ఇంక్లైన్ ను శుక్రవారం సందర్శించారు. ముందుగా వారు శ్రీశ్రీశ్రీ దుర్గా మాతా అమ్మవారి గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయటం జరిగింది. తదనంతరం జీ.డి.కే 11 ఇంక్లైన్ సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన "ఆత్మీయ సన్మాన" కార్యక్రమంకు హాజరు అయిన వారిని అధికారులు, సూపర్ వైజర్లు, యునియన్ నాయకులు, వివిధ డిపార్ట్ మెంట్ల ఉద్యోగులు వారిని ఘనంగా సన్మానించటం జరిగింది.

ఈ సందర్భంగా డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు గారు మాట్లాడుతూ వారికి జీ.డి.కే 11 ఇంక్లైన్ గనితో ఉన్నటువంటి అనుబంధాన్ని పంచుకోవటం జరిగింది. గతంలో వారు జీ.డి.కే 11 ఇంక్లైన్ నందు పని చేసిన ప్పుడు అండర్ గ్రౌండ్ లో చేసిన డెవలప్ మెంట్ పనులను పంచుకోవటం జరిగింది. సింగరేణి లోనే జీ.డి.కే 11 ఇంక్లైన్ అనుకూల గని అని నూతన టెక్నాలజీ తో కంటిన్యుస్ మైనర్ ల ద్వారా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాల కన్నా ఎక్కువ బొగ్గు ఉత్పతి చేసి రికార్డ్ సృష్టించిన గని అని తెలిపారు. సింగరేణి లోనే జీ.డి.కే 11 ఇంక్లైన్ కు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, హైలీ టెక్నాలజీ ప్రవేశ పెట్టిన గని అని, ప్రస్తుతం రెండు కంటిన్యుస్ మైనర్లు ఉండగా త్వరలో మూడవ కంటిన్యుస్ మైనర్ కూడా ప్రవేశపెట్టే ప్రణాలికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. గతంలో బిజీ ప్యానల్, లాంగ్ వాల్ ప్యానల్ ద్వారా అత్యదిక బొగ్గు ఉత్పతి చేపట్టిన గనిగా జీ.డి.కే 11 ఇంక్లైన్ గని అని వారి యొక్క అనుభవాలను ఉద్యోగులతో పాలు పంచుకోవటం జరిగింది. ఈ



సందర్భంగా వారిని అధికారులు, సూపర్ వైజర్లు మరియు అన్ని యునియన్ నాయకులు వారిని ఘనంగా శాలువాలతో పుష్ప గుచ్చెం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ. 1 ఏరియా జిఎం డి. లలిత్ కుమార్ గారు, ఏజెంట్ చిలక శ్రీనివాస్, మేనేజర్ మల్లేష్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరి రాజు, గ్రూప్ ఇంజనీరు రాందాస్, సంక్షేమ అధికారి రవీందర్ అన్ని సంఘాల యునియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుంటను పూడుస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం





**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 22 (అక్షరం న్యూస్)**
రహదారి అభివృద్ధి పేరుతో కుంటలను పూడ్చేస్తున్నారని కుంటలను పూడుస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ దిరాజ్ కుమార్ వినతిపత్రం ఇచ్చిన మత్స్య కార్మికులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఓదెల గ్రామ పంచయతి బహుళ రహదారుల నిర్మాణం చేపట్టింది ఓదెల నుండి పెగడపల్లి వరకు నిర్మించే బహుళ రహదారి విస్తరణ పనులు జరుగుచున్నవి . ఈ క్రమంలో ఓదెల గ్రామపంచాయతీ పరిధిలో గల సర్వే నంబర్ 371 బశెట్టి చెరువులో రోడ్డుకు ఇరువైపుల తీసిన వ్యర్థ డాంబ మరియు మట్టిని వేసి పూడుస్తున్నారు. రహదారికి ఇరువైపుల మట్టి తీసి సమనంగా రోడ్ వేయకుండా అన్యాయంగ బశెట్టి కుంటను మాత్రమే పుడుస్తున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి కుంటను కాపాడాలని. కాంట్రాక్టర్ అక్రమ చర్యల వలన కుంట కింద ఉన్న రైతులకు నీటి ఎద్దడి జరిగే ప్రమాదం ఉంది అని కుంటలో ఇప్పటికే చేప పిల్లల పెంపకం కొరకు వేసిన చేప పిల్లలు చనిపోయే ప్రమాదం పొంచి ఉంది. చేపల అమ్మకం జీవనాధారం చేసుకుని అందులో ఉన్న చేపలు చనిపోవడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే గ్రామంలోని వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వలన చేపల ఎదుగుదల లేకపోవడం జరుగుచున్నది. వినాయక విగ్రహాల నిమజ్జనం చేయడం వలన వినాయక సాగర్ గా పేరొందిన ఈ కుంట ను పూడ్చడం వలన మత్స్యకారులకు అన్యాయం జరగడమే కాకుండా భవిష్యత్తులో వినాయక విగ్రహాల నిమర్జనానికి అవకాశం లేకుండా పోతుంది. ఈ విషయం పై విచారణ జరిపించి త్వరితగతిన తగిన చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు రైతులకు మత్స్యకారులకు న్యాయం చేయగలరని ఓదెల మత్స్యకారుల సంఘం నాయకులు రైతులు కలిసి స్థానికఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో పెండం రాములు తూడి సురేష్ పెండం ఓదెలు తూడి ప్రవీణ్ తూడి రాజయ్య పసెడ్ల స్వామి పోషవేనా విజ్జిగిరి తూడి కుమారస్వామి తూడి శంకర్ మంద రాజయ్య తీగల కొమురెల్లి మంద ఆశాలు పసెడ్ల సంపత్ గరిగంటి మహేష్ పాల్గొన్నారు

## నేడు నగరపాలక సంస్థలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంపై సమావేశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్థానిక శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ – ప్రత్యేకాధికారి ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలు , నిమజ్జనం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో చర్చించడానికి శనివారం ఉదయం 10 గంటలకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) – కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు . సమావేశానికి పోలీస్ , ట్రాఫిక్ , రెవెన్యూ , సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ పి డి సి ఎల్ , అగ్ని మాపక , వైద్య , ఆరోగ్య, మత్స్య శాఖ ల ఉన్నత అధికారులు , హెచ్ కె ఆర్ , నగర గణేష్ ఉత్సవ నిర్వాహక కమిటీ , ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## పూదరికి హై కోర్ట్ లో బెయిల్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ కు శుక్రవారం హై కోర్ట్ లో బెయిల్ లభించింది. రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రేమ జంట వివాహ విషయంలో పోలీసులతో వాగ్వివాదం జరిగిన విషయం విదితమే. ఈ విషయంలో అప్పట్లో కేసు నమోదు చేసి మంథని కోర్ట్ లో హాజరు పరిచారు. అప్పుడు బెయిల్ లభించింది. తిరిగి పెద్దపల్లి కోర్ట్ లో బెయిల్ రద్దు చేయాలనీ పోలీసులు పిటిషన్ వేశారు. దీనితో ఆయన బెయిల్ రద్దు అయింది. అప్పటి నుండి అజ్ఞతం లోకి వెళ్ళాడు. దీనితో హై కోర్ట్ లో బెయిల్ వచ్చింది. బెయిల్ రావడం పట్ల బిఆర్ఎస్ నాయకులు హర్షం వెల్లబుచ్చారు.



## ల్యాబ్ టెక్నీషియన్ కి రాష్ట్ర స్థాయిలో అరుదైన పురస్కారం

### అభినందించిన జిల్లా ప్రధాన వైద్యశాల డిసిహెచ్ఎస్ డాక్టర్ కే.శ్రీధర్



**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 22 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ సుజావుద్దీన్ టీవీ యూనిట్ పెద్దపల్లి లో అందించిన మెరుగైన సేవలకు గాను రాష్ట్ర స్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ గా అరుదైన పురస్కారం అందుకున్నారని జిల్లా ప్రధాన వైద్యశాల డి.సి.హెచ్.ఎస్.డాక్టర్ కే.శ్రీధర్ అభినందించారు వికారాబాద్ లోని అనంతగిరి హరిత రిసార్ట్లో జరిగిన తెలంగాణ మూడవ క్షయ చాతి వ్యాధుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ టిబి జేడీ రాజేశం హాజరై ప్రసంగ అంతరం రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానం చేశారు అందులో పెద్దపల్లి జిల్లాకు చెందిన సుజావుద్దీన్ కు రాష్ట్రస్థాయి అవార్డు రావడం పట్ల జిల్లా వైద్యశాల వైద్యులు సహచర మిత్రులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ టిన్జివో మెడికల్ ఫారం అధ్యక్షులు వి. శ్రీనివాస్ గౌడ్ టీబి యూనిట్ సినియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి స్టాఫ్ సంపత్ జినాథ్ సాబ్రీ,అమృత సురేష్ నాయక్ టి హబ్ స్టాఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన రమేష్





**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 22 (అక్షరం న్యూస్)**
ఓదెల మండలం లోని కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఎస్ జి ఆఫ్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం చేసిన ఎంఈఓ వై రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆటలు విద్యార్థుల్లో ఆరోగ్యం మరియు మానసిక ఎదుగుదలకు ఉపయోగ పడతాయి అని ప్రతి విద్యార్థి ఉత్సాహంగా ఆటల్లో పాల్గొనాలని ఉత్తమ ప్రతిభ చూపి ఆటల్లో ముందుకు వెళ్లాలని విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు...రాష్ట్ర స్థాయికి సెలక్ట్ ఐన విద్యార్థులకు 2000 రూపాయల బహుమతి మడక స్కూల్ ప్రధానోపాధ్యులు అశోక్ రెడ్డి ఓదెల మండలం నుండి క్రీడల్లో రాష్ట్ర స్థాయికి సెలక్ట్ ఐన ప్రతి విద్యార్థికి 2000 రెండువేల రూపాయలు బహుమతి ప్రకటించారు. అదేవిధంగా కనగర్తి ఇంచార్జీ హెచ్ఎం రజాక్ మియా కూడా 2000 రెండు వేల రూపాయలులి బహుమతి ఇచ్చారు ఈ సందర్భంగా బహుమతులు ప్రకటించిన ఉపాధ్యాయులను ఎంఈఓ వై రమేష్ అభినందించారు ఈ కార్యక్రమం లో కనగర్తి వైద్యురాలు మాధవీ రెడ్డి మండలం లోని వ్యాయామ ఉపాధ్యాయులు హరికృష్ణ, రాజేందర్ రెడ్డి,సదానందం, స్వరూప,కుమార్ , శ్రీ విష్ణు లు పాల్గొన్నారు.

## అరుణశ్రీ ని డివిజన్ ప్రజల పక్షాన శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ పీకే రామయ్య కాలనీలో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక రోడ్లు డ్రైనేజీ లేక పీకే రామయ్య కాలనీ మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందినీ తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఒకటో డివిజన్లో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు మరియు ఐమాక్స్ లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ కి ఆదేశాల ఇవ్వడంతో ఇందిరమ్మ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు రోడ్లు,పికె రామయ్య కాలని లో రోడ్లు మరియు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంలో ఎంతగానో కృషి చేసిన రామగుండం కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ ని డివిజన్ ప్రజలందరి తరఫున కాంగ్రెస్ పార్టీ ఒకటో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ఘనంగా పనుల జాతర కార్యక్రమాలు

### -పనుల జాతర కార్యక్రమంలో నిర్మాణం చేసుకునే లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత








**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం లో పనుల జాతర కార్యక్రమం లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీ లలో ఎంపీడీవో శైలజ రాణి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.పశువుల షెడ్డు లు, గొర్రెల షెడ్డు లు, పళ్ళ తోట ల పెంపకం . పొలం గట్లపై మొక్క ల పెంపకం, కమ్యూనిటీ మరియు డ్రైనేజీ చివర సోక్ పిట్ ల నిర్మాణాలకు భూమి పూజలు చేసి మార్కులు పెట్టడం జరిగింది. అనంతరం వ్యక్తిగత సోక్ పిట్ ల నిర్మాణం చేసుకొనే లబ్ది దారుల కు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల కు భూమి పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పూర్తి చేసిన వాజ్ సీకార్స్ లకు మరియు వికలాంగులకు, గ్రామ పంచాయతీ పరిధిలో జలవనరుల నిర్వహణ లో భాగంగా ఫారం పాండ్స్ చెక్ డమ్స్,సోక్ పిట్స్ ద్వారా లబ్ది పొందుతున్న రైతులకు, స్వచ్ఛంద ముగామొక్కలు నాటి సంరక్షిస్తున్న రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఉమేష్, ఈసీ మౌనిక, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లు ఎండ్ షరీఫ్, కవిత,ట అఖిల మరియు అన్ని గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, వివో ఏ లు ఎస్ హెచ్ జి మహిళలు,అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆషా వర్కర్లు ,లబ్ది దారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పనుల జాతరను సద్వినియోగం చేసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరంన్యూస్)ఆగస్టు 22:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర పల్లె మురిసేలా.. ఉండాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం జరిగిన పనుల జాతర గ్రామ సభకు అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు హాజరై మాట్లాడారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో ప్రజలకు ఉపాధి కల్పన, మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర్మకార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద పల్లెలో చేపట్టాల్సిన పనులపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ రూపొందించిన కార్యచరణ ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన పనులను అంకిత భావంతో చేయాల్సిన అవశ్యకత గ రించి వివరించారు. పనుల జాతర కార్యక్రమాన్ని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, మహిళా శక్తి సంఘాల ద్వారా పనులు చేపట్టడానికి మహిళలు ముందుకు రావాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో 'పనుల జాతర-2025' పేరుతో పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో పాటు ఈజీఎస్ లో వంద రోజుల పని దినాలు పూర్తి చేసిన కూలీలను సన్మానించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కోదండరామ్, మాజీ జడ్పీటీసీలు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బొల్లం అజయ్ మణికంఠ, ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, కోళ్ల రవిగౌడ్ ఎండి.బాషుమియా, గాదెమహేందర్ రెడ్డి, కడారి రవి. పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, హజ్మత్ తదితరులు పాల్గొన్నారు

## భద్రాది జిల్లా నుంచి సీపీఐ రాష్ట్ర కమిటీలో 3 మందికి చోటు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 22 ఆగస్ట్/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాది కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు ఎన్నికకాగా జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర కార్యవర్గం నుంచి మరోసారి చోటు దక్కింది. జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికకాగా మరో పదిమందికి రాష్ట్ర సమితీలో చోటు దక్కింది. జిల్లాకు చెందిన కె సారయ్య, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, వై ఉదయ్ భాస్కర్, ఎస్ డి సలీం, రావులపల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్ లు ఎన్నికకాగా సింగరేణి యూనియన్ నాయకుడు మిర్యాల రంగయ్యను రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడువు పెంపు

కరీంనగర్/జమ్మికుంట/అక్షరం న్యూస్:

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో దూరవిద్య లో మొదటి సంవత్సరంలో బిఎ, బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ఎస్. ఓదేలు కుమార్ తెలిపారు. దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ఆగష్టు 30వ తేది లోపు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే దివ్యాంగులకు, షెడ్యూలు తెగలకు, ట్రాన్స్ జెండర్స్ కి ఉచిత విద్య అందించబడుతుందని తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 7382929775 నంబరుకు సంప్రదించాలని సూచించారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 22/అక్షర న్యూస్:



మండలం లోని మర్రివానిపల్లి గ్రామానికి చెందిన పెండ్లి .నవీన్ (24) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే తేదీ 19. 8.2025 (మంగళవారం రోజున )పొలం వద్దకు వెళ్తానని చెప్పి వెళ్లి వచ్చిన తర్వాత వాంతులు చేసుకున్నాడని, ఏం జరిగిందని కుటుంబ సభ్యులు అడగగా గడ్డి మందు తాగానని తెలుపగా జమ్మికుంట లోని ప్రైవేట్ హాస్పటల్ కు తీసుకొచ్చి చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు హనుమకొండ ప్రైవేట్ హాస్పటల్ కి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా గురువారం రోజున రాత్రి మృతి చెందినట్లు నవీన్ తండ్రి పెండ్లి సమ్మయ్య తెలిపారు. తన కొడుకు కడుపునొప్పితో బాధపడేవాడని అతని మృతిపై ఎలాంటి అనుమానం లేదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం క్రాంతికుమార్ తెలిపారు.

## ఇల్లందకుంట మండలంలో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

**ఇల్లందకుంట ఎంపీడీవో రాజేశ్వరరావు**




కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 22/అక్షరం న్యూస్: ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామపంచాయతీలో పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎనిమిది గ్రామాల్లో సుమారు కోటి 16 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. 10 గ్రామాలలో సుమారు ఏడు కోట్ల 22 లక్షల పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనుల్లో ఎక్కువ పని దినాలు పనిచేసిన వికలాంగులకు, పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి .కమలాకర్ రెడ్డి, ఏపీవో రవికుమార్ పంచాయతీ కార్యదర్శులు, టి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి కూనంనేని ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 22 ఆగస్టు/ అక్షరం న్యూస్:

కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మేడ్చెల్ జిల్లా గాజులరామవరంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కూనంనేని ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై ఎమ్మెల్యేగా గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా గడిచిన మూడోళ్లలో రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మేడ్చెల్, మహబూబాబాద్ జిల్లాలో అనేక భూపోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు,



సాగుభూమిని పంపిణి చేశారు. వామపక్షం నుంచి ఒకేఒక్క శాసనసభ్యుడిగా ఉన్న కూనంనేని అసెంబ్లీ సమావేశాల్లో అయన చేసిన ప్రసంగాలు, సమస్యల ప్రస్తావన కూనంనేనికి వివిధ వర్గాల నుంచి ప్రసంశలు అందుకుంటున్నారు. 2023లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలుపొందడంలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గెలిపించడంలో అయన కీలకపాత్ర పోషించారు. కూనంనేని రెండో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచానికే ఆదర్శంగా అద్భుత నిర్మాణం

- **తెలంగాణ ఖ్యాతిని పెంచేలా యూనివర్సిటీ నిర్మాణం**
- **మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటి దేశానికి తలమానికంగా నిలవాలి**
- **అత్యాధునిక సౌకర్యాలతో 300 ఎకరాలలో నిర్మాణం**
- **అన్ని మౌళికసదుపాయాలతో యూనివర్సిటీ ప్లాన్**
- **త్వరలోనే సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక**
- **అధికారులతో వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /22 ఆగస్టు/ అక్షరం న్యూస్: ప్రపంచానికే మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని(కొత్తగూడెం)ఆదర్శంగా నిర్మించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్ లో ప్రముఖ ఆర్కిటెక్ ఉష రూపొందించిన కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్ ను వైస్ ఛాన్స్ లర్ శ్రీమతి యోగితారాణా ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో, అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ నిర్మించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్ ను రూపొందించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టల్లు, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను ముఖ్యమంత్రికి త్వరలోనే చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లను ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. మీదుగాఈ విషయమై భద్రాద్రి కొత్తగూడం కలెక్టర్ తో మాస్టర్ ప్లాన్ గురించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనాలలోనే తాత్కలికంగా తరగతులు నిర్వహించాలని, హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాలలో యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని.. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికంగా ఆకర్షనీయమైన డిజైన్లతో దీనిని నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ 300 ఎకరాల విశాల ప్రాంతంలో రూపుదిద్దుకోని, అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా వేలాది మంది యువ శాస్త్రవేత్తల దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణంతో వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు.

మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి...

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు. ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు చాటేలా మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి విశ్వవిద్యాలయంగా మార్చడంలో, బిల్లు ఆమోదించడంలో తుమ్మల చూపిన చొరవ మరువలేనిది. ఖమ్మం జిల్లా ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పేలా విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల అలుపెరుగని పోరు చేస్తున్నారు.



## విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 22 ఆగస్టు/ అక్షరం న్యూస్ : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ గారు సూచించారు.

తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.

భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



# ప్రతి ఒక్కరూ సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి

**హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు**




కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 22/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ కృష్ణ కాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించారు. ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి హెల్త్ , సూపర్వైజర్స్ రత్నకుమారి, దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారిపై సిడి ఎంఏ, డిటి, సి పి డైరెక్టర్ కు ఫిర్యాదు

- టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ అవకతవకలు
- హుజురాబాద్ లో సెట్ బ్యాక్, అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు శూన్యం
- అధికారులు స్పందించకపోతే లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తా
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 22/అక్షర న్యూస్

హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై మున్సిపల్ కమిషనర్ %డ% డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సీ డి ఎం ఎ )కు, డి టి, సీ పి డైరెక్టర్ కు వేరు వేరుగా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంలో సెట్ బ్యాక్ తీసుకోకుండా, అనుమతులు లేకుండా యదేచ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అదేవిధంగా అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ నిర్మాణాలను అడ్డుకొని చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి వాటిని పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇట్టి విషయమై హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ వారు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయాన్ని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తానని సూర్య కిరణ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 22/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల,బిజిగిరి షరీఫ్ గ్రామాల పరిధిలోని పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కండువా కప్పి పార్టీలోకి ప్రణవ్ ఆహ్వానించారు. తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు,బిజిగిరి షరీఫ్ గ్రామ తాజా,మాజీ సర్పంచ్ కటంగురి యుగంధర్ రెడ్డి లు పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి వెన్నెముకలాగా మారిందని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీలకు రెండు సార్లు కొనసాగింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి,హుజూరాబాద్ ఇంచార్జి గా ఉన్న ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని ఆ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి ఏపీఎం



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 22(అక్షరం న్యూస్) గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరు ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ఏపీఎం సంపత్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో పనుల జాతర సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐకెపి ఏపీఎం సంపత్ ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా పశువులపాకలు గొర్రెల షెడ్లు వర్మి కంపోస్టు గుంతలు కోళ్ల ఫారాలు పొలంబాట నర్సరీ జలవిధి చెక్ డ్యాములు ఊట కుంటలు అదేవిధంగా సిసి రోడ్లు పంచాయతీ భవనాలు అంగన్వాడి భవనాలు మొదలైనవి ఇందులో చేసుకోవచ్చని గ్రామ ప్రజలు మహిళా సంఘాల సభ్యులు అవసరమున్న ఉపాధి పనులను ముందుకొచ్చి చేసుకోవాలని వాటి ద్వారా ప్రతి ఒక్కరు ఉపాధి కల్పన జరుగుతుందని అదేవిధంగా గ్రామంలోని మౌలిక వసతుల కోసం అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు ఆసక్తి గలవారు మేకల పెంపకం గాని పాడి గేదెలు పెంపకం గాని చేసుకునే అవకాశం ఉన్నట్లయితే తప్పకుండా దానికి దరఖాస్తు చేసుకోవాలని వెంటనే దాన్ని మంజూరు చేయించి ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు అదేవిధంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంట తప్పనిసరి నిర్మాణం చేసుకోవాలని అదేవిధంగా కొబ్బరి చెట్టు గాని వివిధ రకాల పండ్ల చెట్లను పెంచుకునేందుకు అవకాశమున్నదని అందుకోసం ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ సిసి పాలితం మల్లయ్య గ్రామ కార భారీ పోలోజు సత్యనారాయణ చారి మహిళా గ్రూప్ వివో ఏ పద్మలత వర్కర్స్ శారద సరూప అంగన్వాడి కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్ టి రాజ్ కుమార్ తోపాటు ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన మందు బాబులు

**ఒకరోజు91మందికి జైలు శిక్షతో పాటు జరి మానా విధింపు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 22/అక్షరం న్యూస్: జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల మందుబాబులు రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ పరోక్షం గానీ ప్రధాన కారణమవుతున్నారు కొన్నిసా ర్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువా త పడుతుండగా ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీ సులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నా రు పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి న్యాయమూర్తులఎదుట హాజరు చేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమా నాలు విధించడంజరుగుతోంది శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో భాగంగా పోలీసు లు 91 మందిపై కేసులు నమోదుచేసి కోర్టు లోహాజరుపరచగా న్యాయమూర్తి16 మం దికి1రోజు జైలుశిక్షతోపాటు1100 జరిమా నా ఒకరికి 2 రోజుల జైలుశిక్షతో పాటు 2 00 జరిమానా 74 మందికి ఒక్కొక్కరికి 11 00 జరిమానా విధించారు వీరిలో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మందికి గాంధా రి పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురికి లింగం పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరికీ నాగిరె డ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి ఒక్క రోజు జైలు శిక్షతో పాటు రూ1100 జరిమా నా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక రికి రెండు రోజులు జైలు శిక్షతో పాటు 200 జరిమానా విధించారుఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూమీ కుటుంబాన్నిఇతరుల ప్రా ణాలను దృష్టిలోఉంచుకొని మద్యం సేవిం చి వాహనం నడపవద్దని మద్యం సేవిం చి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కొం దరు ప్రాణాలు కోల్పోతున్నారని మరి కొం దరు వికలాంగులై జీవితాంతం బాధపడు తున్నారనీ తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ త నిఖీ నిరంతరంగా కొనసాగుతుందని ఇక నైనా వాహన దారులు మద్యం సేవించి వా హనాలను నడపరాదని హెచ్చరించారు ప్ర జలను గమ్యానికి సురక్షితంగా చేరదీయడ మే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్య మని ఆయనసూచించారు .

# వెంకటేశ్వర పల్లి గ్రామంలో పనుల జాతర ప్రారంభం



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 22/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని జమ్మికుంట మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏపీఓ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని పోల్సాని నారాయణరావు పశువుల కొట్టాన్ని ప్రారంభించి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమాన్ని గ్రామాల అభివృద్ధి కొరకు కేటాయించిన నిధులను, పనులను త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో పనుల జాతర కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఏ ఈ ఓ, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొగ్గల భాస్కర్, సుంకిశాల లింగారావు, కిషన్ రావు, సంపత్, బాబు, సారయ్య ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిల ప్రదర్శన



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి యాజమాన్యం కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ తేదీ 22/08/22 రోజున ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న క్రమంలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది ఆకారణంగా లాఠీచార్జి చేసి, కార్మికులను గాయపరిచి,కార్మిక సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించారు.

వెంటనే కార్మిక సంఘాల నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలియజేసి, విధులకు హాజరయ్యారు. నిరసన కార్యక్రమంలో జేఏసీ కార్మిక సంఘాల నాయకులు సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, ఆర్ రాజ మల్లయ్య, బీఆర్ఎస్ ఇజ్జగిరి భూమయ్య, టిఎన్టియుసి ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకం

**జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 22/అక్షరం న్యూస్:

నేరాలను కట్టడి చేయడంలో నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలో ఎంతో కీలకమని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఖురేషి మసీదులో కరీంనగర్ కమిషనర్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలను అమర్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ద్వారా నేరస్తులను ఎవరినైనా గుర్తించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, మసీద్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడికి సత్కారం..

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -22(అక్షరం న్యూస్ )

ఎటువంటి స్వార్థం లేకుండా సంపాదించిన సొమ్ములో సమాజానికి ఖర్చు చేస్తున్న నిస్వార్థ సేవకుడు శాస్త్రవేత్త ముస్తాబాద్ మండలం కొండపూర్ గ్రామనికి చెందిన చిగురు ఆది మల్లన్ బాబా ను ముస్తాబాద్ మండల కేంద్రంలో బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ బీసీటా (బీసిటిఏ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువా తో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలోని వివిధ పాఠశాల ల పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సిల్వర్ మెడల్స్ తో పాటు సామజిక సేవ కార్యక్రమం లు కొనసాగిస్తున్నారని,నేటి విద్యార్థులకు, యువతరానికి, ప్రజలకు ఆదర్శమని, ఇలాంటి గొప్ప ఆలోచనతో సేవ చేసే వ్యక్తి కొండాపూర్ వాసి కావడం గర్వకారణ మన్నారు. ప్రభుత్వ పాఠశాల లకు ఎల్లప్పుడూ సహకరిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ దృక్పథ వ్యక్తి గా ఉన్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు విద్యార్థులకు తమ సేవలను ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం మండల అధ్యక్షులు కాలేరు రాజన్న డి టి ఎఫ్ మండలాధ్యక్షుడు అంజగౌడ్ నాగేశ్వర్ జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈ డుగురాళ్ల సురేష్ గౌడ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# డికెకు సిఎం పదవి దక్కేనా?

**నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి**

**అంతుచిక్కని కాంగ్రెస్ తీరు**



బెంగళూరు,ఆగస్ట్22అక్షరం న్యూస్)

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా÷- నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్దరామయ్య భీష్మించుకున్నారు.ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై-నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్య్ర వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు- పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

## గోదావరికి తగ్గిన వరద ఉధృతి

- **భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి**
- **కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం**

హైదరాబాద్,ఆగస్ట్22అక్షరం న్యూస్)

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు

విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగుల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

న్యూఢిల్లీ,ఆగస్ట్22అక్షరం న్యూస్)

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

- **భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు**
- **వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది**

న్యూఢిల్లీ,ఆగస్ట్22అక్షరం న్యూస్)

పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు.



రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి 1200కోట్లు విడుదల

**మంత్రి సీతక్క చొరవతో నిధులు మంజూరు**

వరంగల్,ఆగస్ట్22 అక్షరం న్యూస్)

ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. పంచాయతీ రాజ్ శాఖ నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు నిధులు విడుదల అయ్యాయి. మంత్రి సీతక్క చొరవతో పంచాయతీరాజ్ శాఖకు రూ.1200 కోట్లు- నిధులు విడుదలయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఇంటిగ్రేటెడ్ భవనాలు, అదేవిధంగా ఎంపీపీ భవనాలకు నిధులు మంజూరయ్యాయి.మరోవైపు.. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల్లో మంత్రి సీతక్క పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఉద్ఘాటించారు మంత్రి సీతక్క.పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. గృహజ్యోతి పథకం కింద రూ.500లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని మంత్రి సీతక్క కోరారు.

## చిమ్మ చీకట్లో విశ్వనగరం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,ఆగస్ట్22అక్షరం న్యూస్)

విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు- వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు- అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్ట్‌లకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

## కావేరీ-గోదావరిల అనుసంధానం

**బనకచర్లపై చర్చ రాలేదన్న రాహుల్ బొజ్జా**

హైదరాబాద్,ఆగస్ట్22అక్షరం న్యూస్) గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై ఎన్‌డబ్ల్యూడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదింపుల భేటీ- ముగిసింది. మరోమారు సమావేశం నిర్వహిస్తామని సీడబ్ల్యూసీ ఛైర్మన్ అతుల్ జైన్ వెల్లడించారు. నదుల అనుసంధానంపై రాష్ట్ర అభిప్రాయాలు వివరించినట్లు- తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా పేర్కొన్నారు. తెలంగాణ నుంచి వెళ్తున్న నీటిలో సగం అంటే.. 74 టీఎంసీలు కోరినట్లు- తెలిపారు. ఏపీ నాలుగు ఇంట్రా లింక్‌లను ప్రతిపాదించింది. తెలంగాణ సమ్మతి లేకుండా ఇంట్రా లింకులు ఆమోదించవద్దని కోరాం. బనకచర్ల లింక్ అంశం అంతగా చర్చకు రాలేదు. ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర అభిప్రాయాలను గతంలోనే చెప్పామని రాహుల్ బొజ్జా వివరించారు.

## కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకాలు...



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 22 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లిలో కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం పాల ఉత్పత్తి దారుల పిల్లల్లో 9,10వ తరగతి విద్యార్థులకు డైరీ మేనేజర్ సుదాకర్ ఉపకార వేతనాలను అందజేశారు. 9మంది విద్యార్థులకు ఒక్కరికి 800ల చొప్పున ఉపకార వేతనాలను, పాల ఉత్పత్తి దారుల దూడలకై 500 చొప్పున ముగ్గురికి ప్రోత్సాహకాన్ని అందజేశారు.కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ సింగిరెడ్డి మల్లారెడ్డి, సెక్రటరీ గుంటి మధుకర్, పాలకవర్గ సభ్యులు అనగోని రాజయ్య, రావుల మల్లేశం, సానగొండ అనిల్, పాల ఉత్పత్తిదారులు జేజేల కొమురయ్య, నాంపల్లి జగన్, దరిపెల్లి శ్రీనివాస్, సుధగోని శ్రీనివాస్, బూడిద సంపత్, అశోధ సతీష్, కొలిపాక శ్రీనివాస్, మాచర్ల పర్శరాములు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీ ని కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 22 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ వర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ రూరల్ ఏసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యద ర్శులు తాల్లపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు గౌడ్, మానకొండూర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి,మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్ నూతన ఏసిపిని కలిసిన వారిలో ఉన్నారు.

## మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

### వెంకటేశ్ వాయిస్‌తో విడుదల

మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి – అనిల్ రావిపూడి సినిమా –టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది .చిరంజీవి –అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా –టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే –టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే –టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ –టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ – వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్–టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి – బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు–ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

## బాస్ పండగకు వస్తున్నాడు

### చిరు సినిమాపై అనిల్ రావిపూడి

'మన శంకరవరప్రసాద్‌గారు'లో వీఎఫ్ఎక్స్ చాలా తక్కువ వాడామని అనిల్ రావిపూడి చెప్పారు. చిన్నప్పటినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ నటిస్తున్న చిత్రానికి 'మన శంకరవరప్రసాద్‌గారు' అనే –టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ మాట్లాడుతూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని తెలిపారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- మహిళా లు వ్యాపారం చేసుకొని.. ఆర్థికంగా వృద్ధి చెందాలిలి
- ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు
- ముస్తాబాద్ లో ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్–22(అక్షరం న్యూస్)

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద ముస్తాబాద్ మండల కేంద్రంలోని శుభోదయం గ్రామైక్య మహిళా సంఘం వారిచే ఏర్పాటు చేసిన నూతన ఎరువుల దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి జిల్లా రవిశాఖ అధికారి వేగం ముస్తాబాద్ మండలం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పనుల జాతర ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు





### 12 మండలాల పరిధిలో 260 గ్రామాలలో ఒకేరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్, ఆగస్టు– 22:(అక్షరం న్యూస్)

పనుల జాతర 2025 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు పనుల జాతర 2025 లో భాగంగా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్ మిషన్, ఉపాధి హామీ పథకం , పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను మన జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని 260 గ్రామాలలో నేడు "పనుల జాతర–2025" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా భూమి పూజలు చేస్తున్నామని అన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %–% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం, కోళ్ళ షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ–భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ఈ కార్యక్రమం కింద చేపడుతున్నామని తెలిపారు.

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్–ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల జాతర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఈ.ఈ పి.ఆర్. సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609